రోడ్డుపై కూలిన వృక్షాల తొలగింపు


కూలిన చెట్లను తొలగిస్తున్న సిబ్బందితో కార్పొరేటర్ మహేందర్

మోతీనగర్: వర్షాలకు అవంతినగర్, పీఆర్‌నగర్‌లో రోడ్లపై చెట్లు కూలి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు సోమవారం మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన స్పందించి జీహెచ్ఎంసీ యూబీడీ సిబ్బందితో అక్కడికి వెళ్లి రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్లను తొలగించారు. కార్యక్రమంలో యూబీడీ ఏఈ శ్రవణ్, సిబ్బంది, నాయకులు రమేశ్ నాయర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు, హోమం


హోమం నిర్వహిస్తున్న మక్కాల సత్యనారాయణ తదితరులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: అమావాస్యను పురస్కరించుకుని బోయిన్‌పల్లి రిటైల్ కూరగాయల మార్కెట్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో సోమవారం అమ్మవారికి పూజలు నిర్వహించారు. రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేసి హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రిటైల్ కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు కోతిమీర్ అశోక్, వైస్ చైర్మన్ రమేశ్, ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల నర్సింగ్, కార్యదర్శి మక్కాల నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే పూజిద్దాం

మోతీనగర్: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుడినే ప్రతిష్ఠించి పూజించాలని శ్రీ వివేకానందనగర్ సేవా సమితి అధ్యక్షుడు గంగుమళ్ల వరప్రసాద్ పేర్కొన్నారు. అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్ కమ్యూనిటీ హాల్‌లో సేవా సమితి ఆధ్వర్యంలోనూ మట్టి వినాయకుడినే పూజిస్తామని తెలిపారు. చైర్మన్ పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హానీ కలుగుతుందన్నారు. కార్యక్రమంలో శివరాం, శేఖర్, సురేశ్, పవన్, రమేశ్, గౌరీ శంకర్, నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య తీర్చినందుకు సన్మానం


రాజేశ్వరరావును సన్మానిస్తున్న ఇంద్రానగర్ వాసులు

బాలానగర్: నీటి సమస్య తీర్చాలని ఇంద్రానగర్ సంక్షేమ సంఘం నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు కోరగా, ఆయన స్పందించి గత నెల 30న ఇంద్రానగర్ హనుమాన్ ఆలయంలో బోరు వేయించారు. దీంతో సోమవారం కాలనీవాసులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆయన నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇంద్రానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గిరి సాగర్, ప్రధాన కార్యదర్శి ఎం.అర్జున్, కోశాధికారి రాజు, సభ్యులు రవి సాగర్, నాగరాజు, అనిల్, విజయ్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు


నరేందర్‌గౌడ్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్

ఓల్డ్ బోయిన్‌పల్లి: బోయిన్‌పల్లి వ్యవసాయ కూరగాయల మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్‌గౌడ్ బర్త్‌డే వేడుకలను ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో సోమవారం ఘనంగా జరిగాయి. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్, నాయకులు పాల్గొని నరేందర్‌గౌడ్‌తో కేక్ కట్ చేయించారు. ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మక్కాల నర్సింగ్‌రావు, సయ్యద్ ఏజాజ్, కర్రె జంగయ్య, మేకల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇండ్లు



దుండిగల్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దుండిగల్‌లోని రెండు ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. దుండిగల్‌లోని మూడో వార్డులో తమ్మలి రాజు, తమ్మలి బాలమణి భార్యాభర్తలు. రాజు గతంలోనే మృతి చెందగా బాలమణి ఇండ్లలో పని చేస్తూ తన ఇద్దరు కుమార్తెలను పోషిస్తుంది. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఇల్లు కూలిపోతుండడంతో వెంటనే అప్రమత్తమై తన కూతుళ్లతో కలిసి బయటకు వచ్చింది. అదే విధంగా దార రుక్కమ్మ, రాజలింగం దంపతులు నివసిస్తున్న ఇల్లు సైతం కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం

- కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్
- నియోజకవర్గవ్యాప్తంగా మాజీ సీఎం వర్ధంతి
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

కూకట్‌పల్లి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ కొనియాడారు. వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ బస్టాండ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్ రెడ్డితో కలిసి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంగా అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలతో నిరుపేదలకు లబ్ధి చేకూర్చారన్నారు. అంతకుముందు బాలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి, కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్–1లోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సూరజ్ తివారీ, నాగిరెడ్డి, తూము వేణు, లక్ష్మయ్య, పుష్పరెడ్డి, కొప్పిశెట్టి దినేశ్ కుమార్, గంధం రాజు, ప్రవీణ్‌కుమార్, అరవింద్ రెడ్డి, మధుగౌడ్, శివచౌదరి, బచ్చు మల్లి, చున్ను పాషా, అయాజ్, రమణ, అనిల్, షకీల్, రమాదేవి, జ్యోతి, రంజిత, సంధ్య, భోజమ్మ, భారతమ్మ, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

పీజేఆర్‌నగర్‌లో..

ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మార్నెళ్ల శ్రీనివాసరావు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఉయ్యూరు శ్రీదేవి, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ రాజా, డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు సూర్యవంశం రూబెన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలు, ఎస్సీ సెల్ సున్నం నారాయణ, సన్యాసిరావు, సుజాత, రాజేశ్, జోసఫ్, సూర్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రమ్యా గ్రౌండ్స్ వద్ద..

కేపీహెచ్‌బీకాలనీలోని రమ్యా గ్రౌండ్స్ వద్ద వైఎస్ఆర్ అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గాలిరెడ్డి, జీఎల్ రెడ్డి, సతీశ్ రెడ్డి, చెన్నారెడ్డి, సుబ్బారెడ్డి, అరవింద్ రెడ్డి, ఖచిన్, సుబ్బు, శేషు, సేనా రెడ్డి, టీ రామిరెడ్డి, వై. రామిరెడ్డి, వెంకట్, ఆది, శేషి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామాంజయ్ రెడ్డి, సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, తిరుపతి మల్లి, కోటేశ్వర్ రావు, నాగిరెడ్డి, పీవీ. సత్యనారాయణ, మోహన్, కృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రమేశ్, నాయకులు

నెహ్రూనగర్‌లో..

మోతీనగర్: పండిట్ నెహ్రూనగర్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ మోహినుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. నరసింహ యాదవ్ తదితరులు ఉన్నారు.

మూసాపేటలో..

మూసాపేట డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు


నివాళులర్పించిన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చున్నూ పాషా తదితరులు


పీజేఆర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం..


కేపీహెచ్‌బీ కాలనీ రమ్యా గ్రౌండ్స్ వద్ద వైఎస్ఆర్ అభిమానులు..

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

జగద్గిరిగుట్ట: డివిజన్ పరిధిలోని మగ్దూంనగర్ పోచమ్మ గుడి సమీపంలో తరుచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగి స్థానికకులు ఇబ్బంది పడేవారు. జనాభాకు అనుగుణంగా పాత 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ లోవోల్టేజీ సరిపోవడం లేదని స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు సోమవారం 160 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

బాధ్యతల స్వీకరణ


కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సౌజన్య

నిజాంపేట్: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా దేవులపల్లి సౌజన్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు కమిషనర్ రామకృష్ణరావుపై హైడ్రా అధికారులు కేసులు నమోదు చేసిన నేపథ్యంలో ఆయన స్థానంలో సౌజన్య కమిషనర్‌గా వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌ను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గణేశ్ ఉత్సవాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ నిజాంపేట్ బీజేపీ అధ్యక్షుడు భిక్షపతియాదవ్, ప్రగతినగర్ అధ్యక్షుడు నరేంద్రచౌదరి ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి ప్రతం అందజేశారు. బీజేపీ పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్‌రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రవియాదవ్‌లు తదితరులు ఉన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో ఎమ్మెల్యేల పర్యటన

ఆల్విన్‌కాలనీ: భారీ వర్షాల నేపథ్యంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్‌తో కలిసి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలను సోమవారం సందర్శించారు. ఎల్లమ్మబండ, అంబేడ్కర్ నగర్, ఆల్విన్‌కాలనీ ఫేజ్ 2, ధరణినగర్, షిరిడి నగర్, అంబీర్ చెరువు పరిసర ప్రాంతాల్లో ముంపు ప్రాంతాలు, కూలిన భారీ వృక్షాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులున్నా వెంటనే సంబంధిత అధికారులు లేదా ఎమ్మెల్యే కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. అధికారులు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్

అల్లాపూర్ డివిజన్‌లో..

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలను కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ నాయకులతో కలిసి సోమవారం సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి జోనల్ కమిషనర్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం ఇబ్బందులు పడుతున్న 1500 మందికి భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేశ్ కుమార్, మాజీ అధ్యక్షుడు శేరి సతీశ్ రెడ్డి, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు మొయినుద్దీన్, సంజీవరావు, మేకల మైఖేల్, రాజేశ్ యాదవ్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లోని సఫ్దర్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ సబిహా బేగం, డిప్యూటీ కమిషనర్ రమేశ్‌తో కలిసి సోమవారం పర్యటించారు. ఇండ్లలోకి వరద చేరి నష్టపోయిన వారిని పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదతో ప్రజలు నిత్యావసరాలు తెచ్చుకునేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారని జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి జేసీబీ సహాయంతో వర్షపు నీరు బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ


లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్న బండి రమేశ్ తదితరులు

సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించాలి

కుత్బుల్లాపూర్: ప్రజా సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కారానికి చొరవ తీసుకోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అపర్ణ పామ్ గ్రోవ్, అవని గార్డెన్స్, నూజివీడు సీడ్స్ పరిసర ప్రాంతాల్లో సోమవారం ఆయన పర్యటించారు. వర్షాల కారణంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక, గుంతలమయమైన రోడ్లపై ప్రవహిస్తున్న వరద, పొంగుతున్న నాలాలను పరిశీలించారు. మూడు రోజులుగా అపర్ణ పామ్ గ్రోవ్‌లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, అలాగే డ్రైనేజీ సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన సంబంధింత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా అపర్ణ పామ్ గ్రోవ్ సెప్టిక్ ట్యాంక్ నుంచి ప్రధాన మురుగునీటి కాలువ పనులు వెంటనే ప్రారంభించి శాశ్వత పరిష్కారం చూపాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు రాజిరెడ్డి, సతీశ్ సాగర్, శివాజీరాజా, జనార్దన్ రెడ్డి, సరిత రావు, శ్రీధర్ రెడ్డి, నరసింహ రెడ్డి, సత్యనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీని పరిశీలిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

కుత్బుల్లాపూర్: వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వివేకానంద్ సూచించారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలు, బస్తీల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయించాలని, వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డి, ఇంజినీరింగ్ డీఈ రూపాదేవి, ఈఈ లు లక్ష్మీగణేశ్, కిష్టప్ప, ఏఈలు మల్లారెడ్డి, రవీందర్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

పారుతున్న వరద..
పొంగుతున్న డ్రైనేజీలు..!


సుభాష్‌నగర్ పైపులైన్ రోడ్డులో పారుతున్న వరద

చింతల్: సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డులో వరద ఇంకా పారుతూనే ఉంది. మరోవైపు భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్లు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపై నిలిచిన వరదను జీహెచ్ఎంసీ, జలమండలి ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఎప్పటికప్పుడు నీటిని దారి మళ్లిస్తున్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మాత్రం నీరు రోడ్లపై పారుతుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం పలు ప్రాంతాల్లో రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు వరదను జేసీబీ సహాయంతో దారి మళ్లించారు.


ఆదర్శనగర్‌లో వరదను తొలగిస్తున్న జలమండలి ఎమర్జెన్సీ టీం ..


పనులను పర్యవేక్షిస్తున్న జలమండలి డీజీఎం రాజేశ్

హైడ్రాకు ఫిర్యాదుల పేరిట వసూళ్లు

- అధైర్యపడవద్దు అండగా ఉంటాం
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఓల్డ్ బోయిన్‌పల్లి: చెరువుల కింద నివాసం ఉండే పేద ప్రజలను భయపెట్టేందుకే కొంతమంది అధికారులకు ఫిర్యాదులు చేస్తూ డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారని, వారికి భయపడవద్దని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భరోసా ఇచ్చారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని ఎస్సీ బస్తీలో స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ నాయకులతో కలిసి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైడ్రా కమిషనర్‌కు కొంతమంది కావాలని ఫిర్యాదులు చేస్తూ రాజకీయం చేస్తున్నారని, వారి ఫొటోలను ప్రజలకు తనకు చూపించారన్నారు. తాను కలెక్టర్‌తో మాట్లాడానని ధైర్యంగా ఉండాలని, ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. 70 ఏళ్లుగా నివాసం ఉంటున్నామని పలువురు వృద్ధులు చెబుతున్నారని అయినా రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారని వాటితో కొంతమంది నాయకులు హైడ్రామా నడుపుతున్నారని ఆరోపించారు. బోయిన్ చెరువు 66 ఎకరాలు ఉందని ఎస్సీ బస్తీ, అంజయ్యనగర్ కొంత భాగం తప్ప మిగితా 60 ఎకరాలు అలాగే ఉందని తెలిపారు. బోయిన్ చెరువును రూ. 16 కోట్లతో అభివృద్ధి చేశామని కొంతమంది నాయకులు ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్న వారిపై హైడ్రా కమిషనర్, పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అన్యాయం జరిగితే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని పేర్కొన్నారు.


ఎస్సీ బస్తీలో నోటీసులు అందుకున్న ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం

బస్తీ దవాఖానాల సందర్శన..

ఓల్డ్ బోయిన్‌పల్లిలోని బస్తీ దవాఖానాలను ఎమ్మెల్యే సందర్శించారు. అద్దె భవనంలో ఇరుకు గదుల్లో నడుస్తుందని హస్మత్‌పేటలోని మోడల్ మార్కెట్ భవనంలోకి మార్చేలా కలెక్టర్‌తో మాట్లాడతానని హామీనిచ్చారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌గౌడ్, కర్రె జంగయ్య, మక్కాల నర్సింగ్‌రావు, మన్నె ఉదయ్ యాదవ్, సయ్యద్ ఏజాజ్, బుర్రి యాదగిరి, బల్‌రాజు, మక్కాల సత్యనారాయణ, దేవేందర్, పోచయ్య, మట్టి శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానాలను గాలికొదిలేసిన ప్రభుత్వం

బాలానగర్: బస్తీ దవాఖానాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ప్రభుత్వం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి బాలానగర్ డివిజన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రతి నెల 60 నుంచి 70 డెలివరీలు జరిగేవని, ప్రస్తుతం 20 నుంచి 30 డెలివరీలు మాత్రమే జరగడం బాధాకరమన్నారు. సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని, పేషెంట్లకు ఇబ్బందుల్లేకుండా సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో బాలానగర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి మమత, వైద్యులు రాజ్యలక్ష్మి, శ్రీదేవి, మౌనిక, పీహెచ్ఎన్, రాములమ్మ, సూపర్‌వైజర్ రజిత, స్వరూపారాణి, రవి, విక్టోరియా, స్టాఫ్ నర్సు లక్ష్మీ కుమారి, లక్ష్మి, సిబ్బంది అభిషేక్ రెడ్డి, నాగార్జున, స్థానిక నాయకులు కృష్ణమూర్తి, నర్రా దేవేందర్ ఉన్నారు.


వైద్యురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం

అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ తనిఖీ

కూకట్‌పల్లి: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావుతో కలిసి సోమవారం తనిఖీ చేశారు. హెల్త్ సెంటర్ డ్యూటీ డాక్టర్ సౌమ్యతో సెంటర్‌లో అందించే మందులు, వసతులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సుశీల్ కుమార్, భాస్కర్ రావు, శారద తదితరులు పాల్గొన్నారు.